## 'ఇంక్యుబేషన్' సెంటర్ ప్రారంభం

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 25: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌లో భాగంగా ఐబీఎం సహకారంతో చేసిన ఇంక్యుబేషన్ సెంటర్‌ను శనివారం ప్రిన్సిపాల్ పద్మావతి, ప్రతినిధులు నవీన్, శ్రీనివాసరావు, తారుమలా దేవి, మంజుల, కృష్ణవేణి పాల్గొన్నారు.

## ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంట్రప్రెన్యూర్ సెల్‌లో ఐబీఎం ఇండియా అందించిన రూ.3.9లక్షల నిధులతో ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా శనివారం ప్రిన్సిపాల్ జి.పద్మావతి వివరాలు వెల్లడించారు. అధ్యాపకులు, సిబ్బంది శ్రీనివాసరావు, తిరుమలాదేవి, కృష్ణవేణి, కృష్ణకుమారి, ట్రస్ట్ బాధ్యులు నవీన్ పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలో ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభం



**ఖమ్మం ఎడ్యుకేషన్ (ఫాస్ట్ న్యూస్)**

గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ వుమెన్ ఖమ్మంలొ వుమెన్ ఎంట్రప్రునెర్ సెల్ లొ ఐబియెం ఇండియా వారి సహకారంతో ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభించడం జరిగింది.జూట్ బ్యాగ్, పెపర్ బ్యాగ్స్, మగ్గం వర్క్, పెపర్ ప్లేట్స్, టైలరింగ్ మొదలైన ట్రైనింగ్స్ తొ పాటుగా ప్రొస్పెక్టివ్ వుమెన్ ఎంట్రప్రునెర్కి మార్కెట్ లింకేజ్, ఫైనాన్షీల్ విషయాలు తెలుగుకొవాలనే ప్రయత్నంతో ఈ సెంటర్ ప్రారంభించడం జరిగింది అని మల్లిక మెమొరియల్ ట్రస్ట్ నవీన్ ప్రతాపనేని చెప్పారు. ఈ ప్రయత్నం వల్ల వారికి తమ ప్రొడక్ట్ మార్కెట్లొ యెలా పొసిషన్ చెయాలి అన్న విషయాలు తెలుస్తాయని చెప్పరు.

పూర్వ విద్యార్థి అయిన ప్రత్యూష ఇంకుబెషన్ సెంటర్ ద్వార జూట్ బ్యాగ్,మగ్గం వర్క్తొ తన మొదటి ప్రయత్నం మొదలు పెడుతున్నట్టు చెప్పారు. శారీ రొలింగ్ పెట్టుకొవడం తన ఉద్దేశ్యం అని, తనకి సహయ సహకారాలు అందిస్తున్న కాలెజ్ కి, ఐబియెం వారికి,మల్లిక మెమొరియల్ ట్రస్ట్, భారతీయ యువ శక్తి వారికి కృతజ్ఞతలు తెలియచేశారు.ఐబియెం ఇండియా వారి 3.9 లక్షల గ్రాంట్సహకారం తొ ఈ సెంటర్ ప్రాంభిస్తునట్లు కళాశాల ప్రిన్సిపల్ జి. పద్మావతి చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, తిరుమలాదేవి, మంజుల, కృష్ణకుమారి,అలుమ్ని కోఆర్డినేటర్ పి. కృష్ణ వేణి , విమెన్ ఎంపవర్ మెంట్ కోఆర్డినేటర్ డా . జి. విద్యా ప్రవీణ, సిహెచ్. వెంకటేశ్వర్ రావు, రాకేష్ శ్రీరామ, ప్రవీణ్ కుమార్, హదస్స రాణి ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫాస్ట్ న్యూస్ Fast News
Main Edition Page 4 26 Mar 2023
https://epaper.fastnewstelugu.net/clip/274

## పోటీ పరీక్షల్లో ప్రశ్నలను అర్థం చేసుకోవడం ముఖ్యం

ఖమ్మంఖానాపురంహవేలి మార్చి29: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీ పరీక్షల్లో బహుళైచ్ఛిక ప్రశ్నలను అర్థం చేసుకోవడంపై బుధవారం కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలలో మహిళా డిగ్రీకళాశాలతో పరస్పర అవగాహన ఒప్పందం (ఎం ఓ యు) కలిగిన ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాల హిందీ విద్యార్థులు అధ్యాపకులు కూడా పాల్గొన్నారు. ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన డాక్టర్. జి. పద్మావతి మాట్లాడుతూ ఈ కార్యశాల అంశం హిందీ విద్యార్థులకే కాక అన్ని సబ్జెక్టుల విద్యార్థులకు అవసరమైన విషయమని అన్నారు.

# పోటీ పరీక్షలలో ప్రశ్నల అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం డాక్టర్ రావులపాటి సీతారామరావు



**ఖమ్మం ఎడ్యుకేషన్ (ఫాస్ట్ న్యూస్)**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీ పరీక్షల్లో బహుళైచ్ఛిక ప్రశ్నలను అర్థం చేసుకోవడంపై ఒక రోజు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలలో మహిళా డిగ్రీ కళాశాలతో పరస్పర అవగాహన ఒప్పందం (ఎంఓయు) కలిగిన ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాల హిందీ విద్యార్థులు, అధ్యాపకులు కూడా పాల్గొన్నారు. ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన డాక్టర్. జి. పద్మావతి మాట్లాడుతూ ఈ కార్యశాల అంశం హిందీ విద్యార్థులకే కాక అన్ని సబ్జెక్టుల విద్యార్థులకు అవసరమైన విషయమని అన్నారు. ముఖ్యఅతిథి ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. బి. వి. రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు తాము చదివిన అంశాలపై స్వయంగా నోట్స్ తయారు చేసుకోవడం ద్వారా వాటిపై అవగాహన పెరుగుతుందని అన్నారు. కీ నోట్ స్పీకర్ కాకతీయ విశ్వవిద్యాలయ కార్యనిర్వాహక వర్గం సభ్యులు మరియు ఎస్సార్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ అయిన డాక్టర్. రావులపాటి సీతారామారావు కార్యశాల ముఖ్య ఉద్దేశాన్ని గురించి వివరిస్తూ పోటీ పరీక్షలలో ప్రశ్నలకు జవాబులు ఇవ్వడంలో మొదట ప్రశ్నను అర్థం చేసుకోవడం ఎంత ముఖ్యమో ఉదాహరణలతో వివరించారు. అనంతరం సీతారాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంపూర్ణ రచనల ప్రతులను కళాశాల ప్రిన్సిపల్ కు మరియు రీడర్స్ క్లబ్ నిర్వాహకు లకు అందించారు. కార్యశాల నిర్వహణను మహిళా కళాశాల హిందీ విభాగాధిపతి డాక్టర్ కే. పద్మారాణి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సిహెచ్. వెంకటేశ్వర్లు, ఐక్యూఏసి. రాకేష్, శ్రీరామ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫాస్ట్ న్యూస్
Fast News
Main Edition Page 2 30 Mar 2023
https://epaper.fastnewstelugu.net/clip/317

స్థానికం/క్లాసిఫైడ్స్ సాక్షి

# డిగ్రీ, పీజీ బ్యాక్‌లాగ్ విద్యార్థులకు అవకాశం

- సెమిస్టర్‌తోపాటు, ఇయర్‌వైజ్ విద్యార్థులకు కూడా..



**కేయూ క్యాంపస్:** కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, అదిలాబాద్ జిల్లాల్లో గతంలో డిగ్రీ, పీజీ కోర్సులు చేసిన విద్యార్థులకు బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు ఉంటే వారు ఆయా సబ్జెక్టుల పరీక్షలు రాసుకునేందుకు చివరి అవకాశం కల్పిస్తూ కేయూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రొఫెషనల్, నాన్ ప్రొఫెషనల్స్ కోర్సులు, సెమిస్టర్ సిస్టమ్, ఇయర్ వైజ్‌స్కీం విద్యార్థులకు ప్రాక్టికల్స్, సెమినార్లు తదితర ఏ పరీక్షల్లోనైనా బ్యాక్ లాగ్స్ ఉన్నవారికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 2022-2023, 2023-2024 విద్యాసంవత్సరాల్లో జరిగే ఆయా పరీక్షలకు బ్యాక్ లాగ్ సబ్జెక్టులకు పరీక్ష ఫీజు చెల్లించుకోవచ్చని పేర్కొన్నారు. అయితే యూనివర్సిటీలో సంబంధిత అధికారులవద్ద ఆయా విద్యార్థులు వ్యక్తిగతంగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అన్ని యూజీ, పీజీ, నాన్ ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులకు ఒక సెమిస్టర్‌కు రూ.2,000 ప్రాసెసింగ్ ఫీజు, రూ.3,000 చొప్పున ఒక పేపర్‌కు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అన్ని యూజీ, పీజీ కోర్సులు నాన్ ప్రొఫెషనల్స్ కోర్సులకు ఇయర్ వైజ్‌స్కీం విద్యార్థులకు ప్రాసెసింగ్ ఫీజు రూ.3,000, రూ.4,000 చొప్పున ఒక పేపర్‌కు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అన్ని యూజీ, పీజీ కోర్సులు ప్రొఫెషనల్ కోర్సులకు ప్రాసెసింగ్ ఫీజు ఒక సెమిస్టర్‌కు రూ.3,000, రూ.5,000 ఒక పేపర్‌కు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుందని రిజిస్ట్రార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్‌లో శిక్షణ

**ఖమ్మం సహకారనగర్:** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు పోటీ పరీక్షల్లో బహుళైచ్ఛిక ప్రశ్నలను అర్థం చేసుకోవడంపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బీవీ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ సీతారాం మాట్లాడారు. అనంతరం సీతారాం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంపూర్ణ రచనల ప్రతులను అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హిందీ విభాగాధిపతి డాక్టర్ కె.పద్మారాణి, అధ్యాపకులు కృష్ణవేణి, సీహెచ్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**పోటీ పరీక్షలపై అవగాహన** **ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే:** పోటీ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన ముఖ్యమని కేయూ పాలకమండలి సభ్యుడు, అధ్యాపకుడు డాక్టర్ రావులపాటి సీతారామ్ అన్నారు. ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు బుధవారం నిర్వహించిన కార్యశాలలో ఆయన పాల్గొని ప్రసగించారు. ప్రశ్నలకు జవాబులు ఇవ్వాలంటే.. మొదట ప్రశ్నను అర్థం చేసుకోవటం ఎంత ముఖ్యమో ఉదాహరణలతో వివరించారు. ప్రిన్సిపల్ జి.పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బీవీరెడ్డి, హిందీ విభాగాధిపతి డాక్టర్ కె.పద్మారాణి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పి.కృష్ణవేణి, రాకేశ్ శ్రీరామ తదితరులు పాల్గొన్నారు.

బుధవారం
12 ఏప్రిల్ 2023
ఆంధ్రప్రభ
9
w.prabhanews.com epaper.prabhanews.com

## మహిళా కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

-అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు



పి. మానస    ఎల్.మేఘన    బి.దివ్య

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 11(ప్రభ న్యూస్) : ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ముగ్గురు ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాలలో మంగళవారం జరిగిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల బాటనీ లెక్చరర్ క్రిష్ణవేణి తెలిపారు. పిరామల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ వారు టిఆర్ రిలేషన్ మేనేజర్ ఉద్యోగాలకు నిర్వహించిన ఈ జాబ్ మేళాలో మొత్తం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి పన్నెండు మంది విద్యార్థులు పాల్గొనగా, బీకాం విద్యార్థిని పి.మానస, బీఎస్సీ బీజెడ్ సి చెందిన లక్ష్మీ శెట్టి మేఘన, బానోతు దివ్య అర్హత సంపాదించి అపాయింట్మెంట్ ఆర్డర్లు అందుకున్నట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన ముగ్గురు విద్యార్థులను మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పద్మావతి, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం అభినందించి నట్లు లెక్చరర్ కృష్ణవేణి తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారిని స్ఫూర్తిగా తీసుకుని మరికొందరు విద్యార్థులు ఆ రీతిలో ముందుకు సాగాలని ప్రిన్సిపాల్, ఆధ్యాపకులు ఆకాంక్షించారు. వారిని అభినందించి మిఠాయిలు తినిపించారు.

## త్వరలో కేయూ సెమిస్టర్ ఫలితాలు

**కేయూ క్యాంపస్:** కాకతీయ యూనివర్సిటీ పరిధి ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో ఈఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన డిగ్రీ కోర్సుల బీఏ, బీకాం, బీబీఎం, బీఎస్సీ, బీసీఏ కోర్సుల మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు త్వరలో వెలువడనున్నాయి. జవాబు పత్రాల మూల్యాంకణం ఇటీవలే పూర్తయింది. ఈసారి కేయూ పరీక్షల విభాగం తో పాటు ఖమ్మంలోనూ మూల్యాంకణం నిర్వహించగా సుమారు 47 రోజుల్లోనే ప్రక్రియ ముగిసింది. వారం రోజుల్లో ఫలితాలు విడుదల చేయడానికి కసరత్తు చేస్తున్నామని కేయూ పరీక్షల నియంత్రణాధికారి పి.మల్లారెడ్డి తెలిపారు.

## పోటీ పరీక్షల్లో ప్రశ్నలను అర్థం చేసుకోవడం ముఖ్యం

ఖమ్మంఖానాపురంహవేలి మార్చి29: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీ పరీక్షల్లో బహుళైచ్ఛిక ప్రశ్నలను అర్థం చేసుకోవడంపై బుధవారం కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలలో మహిళా డిగ్రీకళాశాలతో పరస్పర అవగాహన ఒప్పందం (ఎం ఓ యు) కలిగిన ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాల హిందీ విద్యార్థులు అధ్యాపకులు కూడా పాల్గొన్నారు. ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన డాక్టర్. జి. పద్మావతి మాట్లాడుతూ ఈ కార్యశాల అంశం హిందీ విద్యార్థులకే కాక అన్ని సబ్జెక్టుల విద్యార్థులకు అవసరమైన విషయమని అన్నారు.



## జాబ్ మేళాలో ముగ్గురికి ఉద్యోగాలు

**ఖమ్మంటౌన్, వెలుగు:** నగరంలోని ప్రభుత్వ ఎస్ఆర్ అండ్ బీజీఎస్ఆర్ కాలేజీలో మంగళవారం జరిగిన జాబ్ మేళాలో ప్రభుత్వ ఉమెన్స్ కాలేజీకు చెందిన ముగ్గురు విద్యార్థినులు ఉద్యోగాలు సాధించారు. పిరామల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ వారు టీఆర్ రిలేషన్ మేనేజర్ ఉద్యోగాలకు 12మంది పాల్గొన్నారు. పి.మానస, లక్ష్మీశెట్టి మేఘన, బానోతు దివ్యఅర్హత సాధించారు. ముగ్గురిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.పద్మావతి, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

V6 వెలుగు Wed, 12 April 2023 https://epaper.v6ve

# ఉత్తమ లక్ష్యాన్ని నిర్ధేశించుకోండి

-లక్ష్య సాధన దిశగా అడుగులేయండి
-వీడ్కోలు సమావేశంలో ప్రిన్సిపాల్ డా॥ పద్మావతి






**ప్రజాపక్షం/ ఖమ్మం :** విద్యార్థులు ఉత్తమ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ఆ లక్ష్య సాధన దిశగా నిరంతర కృషి జరపాలని ఖమ్మం మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా॥ పద్మావతి తెలిపారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకున్నప్పుడే ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతామని ఆమె తెలిపారు. మహిళా కళాశాలలో డిగ్రీ మూడవ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థుల వీడ్కోలు సభ శుక్రవారం స్థానిక మహిళా కళాశాలలో జరిగింది. ఈ వీడ్కోలు సభకు అధ్యక్షత వహించిన పద్మావతి మాట్లాడుతూ సామాన్యులను సైతం మాన్యులుగా మార్చగలిగేది విద్య మాత్రమేనని ఏ సంపద ఇవ్వలేని కీర్తిని విద్య ద్వారా సంపాదించుకోవచ్చునన్నారు. అందుకు నిరంతర కృషి అవసరమని ఆమె తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వపరంగా ఇతరత్రా అనేక అవకాశాలు ఉన్నాయని ఆ అవకాశాలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. అన్ని వనరులను వినియోగించుకున్నప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలుగుతామన్న వాస్తవాన్ని నిరంతరం మననం చేసుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాలు పెంచడంలో విద్యార్థినులు కీలక పాత్ర వహించాలని ఆమె కోరారు. ఆర్థికంగా నిలదొక్కుకున్న తర్వాత ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని కలిగి ఉండాలని నిరంతర ప్రయత్నం చేస్తే సాధించలేనిది ఏమి లేదన్నారు. ఈ వీడ్కోలు సభకు ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఆర్‌జెడి డా॥ దర్శన్ మాట్లాడుతూ మహిళా కళాశాల విద్యార్థులు ఈ కళాశాలకు మంచి పేరు తీసుకు వచ్చారని వారు అభినందనీయులన్నారు. ఇప్పుడు కూడా ఉత్తమ అభిరుచితో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 30 మంది విద్యార్థులకు కరాటే, టైలరింగ్‌లో శిక్షణ అనంతరం సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కళాశాలలో చదివి రాష్ట్ర స్థాయిలో పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించిన ఇందుప్రియను మెమొంటోతో సత్కరించారు. సభకు అతిథులుగా హాజరైన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ విద్యతో పాటు స్వయం సమపార్జన వైపు విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. అందుకే కళాశాలలో ట్రస్టు తరుపున టైలరింగ్ శిక్షణ కొరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐబిఎం సీనియర్ సొల్యూషన్ ఆర్కిటెక్ పి. నవీన్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు తమ సంస్థ వైపు నుంచి సహాయ సహకారాలు అందజేస్తామని, ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకటేశ్వర్లు, రఘునందన్, రాకేష్, రాజీరెడ్డి, కృష్ణవేణి, విద్యా ప్రవీణ, అదసరాణి, మార్షియానా, ఇందిర, చరిత్ర, పద్మావతి, రామారావు, రాంకుమార్, నర్సింహారావు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
06 Jun 2023 - Page 7


## పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర పై అవగాహన

-కాలుష్యాన్ని తగ్గించి,పర్యావరణాన్ని పరిరక్షించాలి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్ )** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం , ఇకోక్లబ్ లు ఖమ్మం జిల్లా అటవీ శాఖ గ్రీన్ వే ఆర్గనైజేషన్ల సంయుక్త సారధ్యంలో వెలుగుమట్లలో గల అర్బన్ ఫారెస్ట్ పార్కులోని ప్లాస్టిక్ వర్గాలను ఏరి పార్కును శుభ్రపరిచారు. ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవాన్ని "బీట్ ద ప్లాస్టిక్" థీమ్ తో ప్రపంచ ప్రజలలో ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన పెంచడం, కాలుష్యాన్ని తగ్గించడానికి మొక్కలను నాటి, పెంచడంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టింది. దానిలో భాగంగా మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు అటవీ శాఖ సిబ్బందితో కలిసి వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్క్ మొత్తం కలియతిరిగి పర్యాటకులు వదిలి వెళ్ళిన ప్లాస్టిక్ బాటిళ్లు కవర్లు మొదలైన వ్యర్థాలను ఏరి నిర్దేశిత స్థలాలకు చేర్చారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ బి. బాబు ఫారెస్ట్ రేంజ్ అధికారి బి. రాధిక కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు పి. కృష్ణవేణి,గ్రీన్ వే నిర్వాహకులు డి. రవికుమార్ లు పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు, ముఖ్యంగా మహిళా విద్యార్థుల పాత్ర పై అవగాహన కల్పించారు. డీఎఫ్ఓ శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం పాఠ్యాంశాలలో కానీ ప్రపంచంలో కానీ పర్యావరణ పరిరక్షణపై ఎక్కడా ప్రస్తావన లేదన్నారు. కానీ నేడు ప్రపంచవ్యాప్తంగా ఈ అంశాన్ని ప్రతి స్థాయిలోని విద్యలో ఒక ప్రధాన అంశంగా చేర్చడం వెనక ఉద్దేశం పర్యావరణంలోని ప్రతి అంశం కాలుష్యానికి గురవడం మరియు ప్రకృతి వనరుల క్షీణత అని పేర్కొన్నారు. కనుక విద్యార్థులు విద్యార్థులు "ప్రపంచవ్యాప్తంగా ఆలోచించి స్థానికంగా చర్యలు చేపట్టాలని" ఉద్బోధించారు. .. కళాశాల ప్రిన్సిపాల్ డా.జి. పద్మావతి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అర్థవంతంగా నిర్వహించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీ వేణుమాధవ్ కళాశాల హెర్బేరియం కీపర్ శ్రీకాంత్ అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో ఉద్యోగం సాధించిన మహిళా కళాశాల విద్యార్థులు



**ఖమ్మం ఎడ్యుకేషన్ (ఫాస్ట్ న్యూస్)**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ముగ్గురు ఎస్ఆర్బిజిఎన్ఆర్ కళాశాలలో మంగళవారం జరిగిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించారు. పిరామల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ వారు టిఆర్. రిలేషన్ మేనేజర్ ఉద్యోగాలకు నిర్వహించిన ఈ జాబ్ మేళాలో మొత్తం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి పన్నెండు మంది విద్యార్థులు పాల్గొనగా బీకాం విద్యార్థిని పి.మానస, బీఎస్సీ బీజెడ్సి చెందిన లక్ష్మీ శెట్టి మేఘన, బానోతు దివ్య అర్హత సంపాదించి అపాయింట్మెంట్ ఆర్డర్లు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆ ముగ్గురు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. పద్మావతి, అధ్యాపక అధ్యాపకేతర బృందం అభినందించారు.


ఫాస్ట్ న్యూస్
Fast News
Fast news Page 3 12 Apr 2023
https://epaper.fastnewstelugu.net/clip/502

# ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా పర్యావరణ పరిరక్షణలో మహిళా విద్యార్థుల పాత్ర పై అవగాహన

ఖమ్మం బ్యూరో,జూన్5(జనంసాక్షి)
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం మరియు ఐకోక్లబ్ లు ఖమ్మం జిల్లా అటవీ శాఖ మరియు గ్రీన్ వే ఆర్గనైజేషన్ల సంయుక్త సారథ్యంలో వెలుగుమట్లలో గల అర్బన్ ఫారెస్ట్ పార్కులోని ప్లాస్టిక్ వర్గాలను ఏరి పార్కును శుభ్రపరిచారు. ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవాన్ని "బీట్ ద ప్లాస్టిక్" థీమ్ తో ప్రపంచ ప్రజలలో ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన పెంచడం, కాలుష్యాన్ని తగ్గించడానికి మొక్కలను నాటి, పెంచడంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టింది. దానిలో భాగంగా మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు అటవీ శాఖ సిబ్బందితో కలిసి వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్క్ మొత్తం కలియతిరిగి పర్యాటకులు వదిలి వెళ్ళిన ప్లాస్టిక్ బాటిళ్లు కవర్లు మొదలైన వ్యర్థాలను ఏరి నిర్దేశిత స్థలాలకు చేర్చారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా అటవీ శాఖ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ , బి. బాబు ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీమతి బి. రాధిక మరియు కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు పి. కృష్ణవేణి మరియు గ్రీన్ వే నిర్వాహకులు డి. రవికుమార్ లు పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు, ముఖ్యంగా మహిళా విద్యార్థుల పాత్ర పై అవగాహన కల్పించారు. డీఎఫ్ఓ సిద్దార్థ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం పాఠ్యాంశాలలో కానీ ప్రపంచంలో కానీ పర్యావరణ పరిరక్షణపై ఎక్కడా ప్రస్తావన లేదన్నారు. కానీ నేడు ప్రపంచవ్యాప్తంగా ఈ అంశాన్ని ప్రతి స్థాయిలోని విద్యలో ఒక ప్రధాన అంశంగా చేర్చడం వెనక ఉద్దేశం పర్యావరణంలోని ప్రతి అంశం కాలుష్యానికి గురవడం మరియు ప్రకృతి వనరుల క్షీణత అని పేర్కొన్నారు. కనుక విద్యార్థులు విద్యార్థులు "ప్రపంచవ్యాప్తంగా ఆలోచించి స్థానికంగా చర్యలు చేపట్టాలని" ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వేణుమాధవ్ కళాశాల హెర్బేరియం కీపర్ శ్రీకాంత్ ఇంకా అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.జి. పద్మావతి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అర్థవంతంగా నిర్వహించిన విద్యార్థులను అభినందించారు.










# డిగ్రీ విద్యార్థుల వీడ్కోలు సంబరాలు



**ఖమ్మం ఎడ్యుకేషన్ (ఫాస్ట్ న్యూస్)**
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ జి పద్మావతి అధ్యక్షత వహించి విద్యార్థినులు వారి సమర్థతను నిరూపించుకొని జీవితంలో మంచి విలువలు కలిగిన వారుగా ప్రతి ఒక్కరూ ఏదో ఒక వృత్తిలో నిలబడాలని కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు. అదేవిధంగా ముఖ్య అతిథి రిటైర్డ్ ఆర్జెడి డాక్టర్ బి దర్శన్ కరాటే, టైలరింగ్ సర్టిఫికెట్ కోర్సులలో తర్ఫీదు పొందిన విద్యార్థినులను అభినందించి సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఐబీఎం నవీన్ మాట్లాడుతూ వివిధ కోర్సులలో నైపుణ్యం కలిగిన విద్యార్థులకు ఐబీఎం తరఫున సహాయం అందజేస్తామని తెలియజేశారు. ప్రత్యేక అతిథి సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిస పుల్లయ్య మాట్లాడుతూ మీలో ఉన్న నైపుణ్యాలను పెంపొందించుకొని ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఐసిఐసి కోఆర్డినేటర్ రాకేష్, శ్రీరామ, అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ రాజి రెడ్డి, కల్చరల్ కమిటీ డాక్టర్ ఎస్ విద్యా ప్రవీణ, పద్మావతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామ కుమారస్వామి, డాక్టర్ మాజీయన, కృష్ణవేణి, నరసింహారావు, హదస్వరని ఇందిరా చరిత్ర,



కవిత, రామారావు, వెంకన్న, యాదగిరి, శ్రీను తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలి




**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలని జిల్లా అటవీ శాఖాధికారి సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్ తెలిపారు. సోమవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో వెలుగుమట్ల అర్బన్ ఫారెస్టు పార్కులో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం, ఇకో క్లబ్ , ఖమ్మంజిల్లా అటవీశాఖ, గ్రీన్‌వే ఆర్గనైజేషన్‌ల సంయుక్త సారథ్యంలో వెలుగుమట్లలో గల అర్బన్ ఫారెస్టు పార్కులోని ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి పార్కును శుభ్రపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్టు డివిజనల్ అధికారి బి. బాబు, ఫారెస్టు రేంజ్ అధికారి బి. రాధిక, కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు పి. కృష్ణవేణి, గ్రీన్‌వే నిర్వహకులు డి.రవికుమార్, ఫారెస్టు సెక్షన్ అధికారి వేణుమాధవ్, కళాశాల కీపర్ శ్రీకాంత్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం




**ఖమ్మం ఎడ్యుకేషన్ (ఫాస్ట్ న్యూస్)**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం వారు వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్క్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం, ఇకోక్లబ్లు ఖమ్మం జిల్లా అటవీ శాఖ, గ్రీన్ వే ఆర్గనైజేషన్ల సంయుక్త సారథ్యంలో వెలుగుమట్లలో గల అర్బన్ ఫారెస్ట్ పార్కులోని ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి పార్కును శుభ్రపరిచారు. ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవాన్ని "బీట్ ద ప్లాస్టిక్" థీమ్తో ప్రపంచ ప్రజలలో ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన పెంచడం, కాలుష్యాన్ని తగ్గించడానికి మొక్కలను నాటి, పెంచడంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టింది. దానిలో భాగంగా మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు అటవీ శాఖ సిబ్బందితో కలిసి వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్క్ మొత్తం కలియతిరిగి పర్యాటకులు వదిలి వెళ్ళిన ప్లాస్టిక్ బాటిళ్లు కవర్లు మొదలైన వ్యర్థాలను ఏరి నిర్దేశిత స్థలాలకు చేర్చారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ బి. బాబు,ఫారెస్ట్ రేంజ్ అధికారి బి. రాధిక,కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు పి. కృష్ణవేణి, గ్రీన్ వే నిర్వాహకులు డి. రవికుమార్లు పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు,ముఖ్యంగా మహిళా విద్యార్థుల పాత్రపై అవగాహన కల్పించారు. డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం పాఠ్యాంశాలలో కానీ, ప్రపంచంలో కానీ పర్యావరణ పరిరక్షణపై ఎక్కడా ప్రస్తావన లేదన్నారు. కానీ నేడు ప్రపంచవ్యాప్తంగా ఈ అంశాన్ని ప్రతి స్థాయిలోని విద్యలో ఒక ప్రధాన అంశంగా చేర్చడం వెనక ఉద్దేశం పర్యావరణంలోని ప్రతి అంశం కాలుష్యానికి గురవడం, ప్రకృతి వనరుల క్షీణత అని పేర్కొన్నారు.విద్యార్థులు "ప్రపంచవ్యాప్తంగా ఆలోచించి స్థానికంగా చర్యలు చేపట్టాలని" ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వేణుమాధవ్,కళాశాల హెర్బేరియం కీపర్ శ్రీకాంత్,అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



Fast news Page 2 06 Jun 2023
https://epaper.fastnewstelugu.net/clip/1662


# ప్రజాజీవనంపై జాతీయ అవగాహన సదస్సు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 11 : ప్రజాజీవనంపై అవగాహనా సదస్సులు నిర్వహించడం సంతోషదాయకమని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ పద్మావతి పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాలలో క్లమేట్ చేంజ్‌పై అంతర్జాల జాతీయ సదస్సు జరిగింది. అంతర్జాతీయ మాధ్యమంగా వాతావరణంలో మార్పులు, మొక్కలు, ఇతర జీవజాతులపై ప్రభావాలు అనే అంశంపై సదస్సు జరిగింది. దీనికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో హర్యానా రాష్ట్ర అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ శివాని కృష్ణ, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ముజాహిద్, అధ్యాపకులు పీ కృష్ణవేణి, డాక్టర్ చైతన్య, పద్మారాణి పాల్గొన్నారు.

## వాతావరణం మార్పులపై అవగాహన సదస్సు



ఖమ్మం (ఫాస్ట్ న్యూస్): డిగ్రీ కళాశాలలో క్లైమేట్ చేంజ్‌పై అంతర్జాల జాతీయ సదస్సు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలో నేడు అంతర్జాలం మాధ్యమంగా వాతావరణంలో మార్పులు మొక్కలు,ఇతర జీవజాతులపై వాటి ప్రభావాలు అనే అంశంపై జాతీయ సదస్సు జరిగింది. కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతీయ సదస్సులో దేశం నలుమూలల నుండి అధ్యాపకులు, విద్యార్థులు ఇతర వ్యవసాయ సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి మాట్లాడుతూ నేడు ప్రజాజీవనంపై ఎంతో ప్రభావాన్ని చూపిస్తున్న వాతావరణంలో మార్పులు అనే అంశంపై సదస్సును నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ సదస్సులో హర్యానాలోని అశోక యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న డాక్టర్ శివాని కృష్ణ వాతావరణ పరిస్థితులలోని మార్పులు మొక్కలు,జంతువుల పరస్పర సంబంధాలపై ఏ విధమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయో వివరించారు. పుదుచ్చేరిలోని భారతీ దాసన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పని చేస్తున్న డాక్టర్ ముజాహిద్ మహమ్మద్ వాతావరణలోని మార్పులు, మొక్కల పెరుగుదల,పుష్ప ఉత్పత్తి,పంట దిగుబడిపై చూపించే నకారాత్మక ప్రభావాలను సోదాహరణంగా వివరించారు. ఈ జాతీయ సదస్సు సమన్వయకర్తగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు పి కృష్ణవేణి వ్యాఖ్యాతగా ఆంధ్రప్రదేశ్లోని గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ చైతన్య సాంకేతిక సహాయాన్ని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల హిందీ అధ్యాపకులు డాక్టర్ కే పద్మారాణి వ్యవహరించారు.



ఫాస్ట్ న్యూస్
తెలుగు దినపత్రిక
Fast News
వాస్తవమైన వార్తలకు ఆధారం

Fast news Page 1 12 Jun 2023
https://epaper.fastnewstelugu.net/clip/1781

## వాతావరణ మార్పులపై అంతర్జాల జాతీయ సదస్సు

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: వాతావరణ మార్పులపై అంతర్జాల జాతీయ సదస్సును ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో దేశం నలుమూలల నుంచి అధ్యాపకులు, విద్యార్థులు, వ్యవసాయ సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ జి.పద్మావతి మాట్లాడుతూ.. ప్రజా జీవనంపై ఎంతో ప్రభావాన్ని చూపిస్తున్న వాతావరణంలో మార్పులు అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భారతిదాస ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ ముజాహిద్ మహ్మద్, జాతీయ సమన్వయకర్త ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకురాలు పోట్ల కృష్ణవేణి, ఆచార్యులు చైతన్య చరకన, కె. పద్మారాణి తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణంలో మార్పులతో ప్రజాజీవనంపై పెను ప్రభావం

- క్లైమేట్ చేంజ్ జాతీయ అంతర్జాల సదస్సులో వక్తలు

**దిశ, ఖమ్మం బ్యూరో:** వాతావరణంలో మార్పులు ప్రజాజీవనంపై పెను ప్రభావం చూపుతున్నదని ప్రొఫెసర్లు అభిప్రాయపడ్డారు. ఆదివారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలో అంతర్జాలం మాధ్యమంగా వాతావరణంలో మార్పులు మొక్కలు, ఇతర జీవజాతులపై వాటి ప్రభావాలు అనే అంశంపై జాతీయ సదస్సు జరిగింది. కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతీయ సదస్సులో దేశం నలుమూలల నుంచి అధ్యాపకులు, విద్యార్థులు ఇతర వ్యవసాయ సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి అధ్యక్షత వహించిన ఈ సదస్సులో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శివాని కృష్ణ వాతావరణ పరిస్థితుల్లోని మార్పులు, మొక్కలు, జంతువుల పరస్పర సంబంధాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తున్నాయో వివరించారు. ప్రొఫెసర్ డాక్టర్ ముజాహిద్ మహమ్మద్ వాతావరణంలోని మార్పులు, మొక్కల పెరుగుదల పుష్ప ఉత్పత్తి, పంట దిగుబడిపై చూపించే నకారాత్మక ప్రభావాలను సోదాహరణంగా వివరించారు. సదస్సు సమన్వయకర్తగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు కృష్ణవేణి, వ్యాఖ్యాతగా ఏపీ గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చైతన్య చరకన, సాంకేతిక సహాయాన్ని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల హిందీ అధ్యాపకులు డాక్టర్ పద్మారాణి అందజేశారు.

## వాతావరణ మార్పుపై జాతీయ సదస్సు

ఖమ్మం ఖానాపురంహవేలి, జూన్ 11: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రి కళాశాలలో ఆదివారం వాతావరణ మార్పుపై అంతర్జాల జాతీయ సదస్సు నిర్వహించారు. వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ జాతీయ సదస్సులో దేశం నలుమూలల నుంచి అధ్యాపకులు, విద్యార్థులు ఇతర వ్యవసాయ సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.పద్మావతి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో హర్యానాలోని అశోక యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శివాని కృష్ణ వాతావరణ పరిస్థితుల లోని మార్పులు మొక్కలు జంతువుల పరస్పర సంబంధాలపై ఏ విధమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయో వివరించారు. పుదుచ్చేరిలోని భారతీ దాసన్ ప్రభుత్వ మహిళా డిగ్రి కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ముజాహిద్ మహమ్మద్ వాతావరణ లోని మార్పులు, మొక్కల యొక్క పెరుగుదల పుష్ప ఉత్పత్తి పంట దిగుబడిపై చూపించే నకారాత్మక ప్రభావాలను సోదాహరణంగా వివరించారు. ఈ జాతీయ సదస్సు సమన్వయకర్తగా ప్రభుత్వ మహిళా డిగ్రి కళాశాల వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు పి.కృష్ణవేణి, వ్యాఖ్యాతగా ఆంధ్రప్రదేశ్‌లోని గణపవరం ప్రభుత్వ డిగ్రి కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చైతన్య వ్యవహరించారు.